క్లుప్తంగా

అభయాంజనేయస్వామిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్


అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంట పద్మశ్రీ

పెదపాడు: మండలంలోని అప్పనవీడులో వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంట పద్మశ్రీ ప్రసాదరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దెందులూరు ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, సప్పా మురళీ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


పెదపాడులో రికార్డులు పరిశీలిస్తున్న పెదపాడు ఎస్సై కృష్ణ చల్లా

పెదపాడు: విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పెదపాడు ఎస్సై కృష్ణ చల్లా విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు పెదపాడులోని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పాత శాలలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్, నైట్ వాచ్‌మెన్‌లతో మాట్లాడి బాలికల భద్రత దృష్ట్యా పలు సూచనలు, సలహాలు అందజేశారు.

ఇష్టంతో చదవండి ఉన్నతంగా ఎదగండి

పెదవేగి : ఇష్టంతో చదవండి...ఉన్నతంగా ఎదగండి అంటూ పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పెదవేగి మండలం కూచింపూడి ప్రభుత్వ బాలుర సాంఘీక సంక్షేమ వసతి గృహంలో శనివారం రాత్రి విద్యార్థులతో కలిసి ఎస్సై భోజనం చేశారు.

కాగుపాడులో జిల్లా అధికారి విచారణ


కాగుపాడు హైస్కూల్లో విచారణ చేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: మండలంలోని కాగుపాడు జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులపై వచ్చిన ఆరోపణలపై శనివారం విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంవీ అవధాని విచారణ చేశారు. ఇటీవల గ్రామస్తులు పాఠశాలలోని ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో కడియాల చిట్టిబాబు, విద్యా కమిటీ చైర్మన్ యాంత్రపాటి ఆనంద్, ఎంఈఓ-2 కె.శ్రీనివాసరావు, హెచ్ఎం ఎం.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: స్థానిక చిట్టివలసపాకలు ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సుమారు 60 నుంచి 65 ఏళ్ల వయస్సు గల వృద్ధుడు గుర్తు తెలియని రైలు బండి నుంచి జారిపడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడు ఎత్తు సుమారుగా 5.5, తెల్లని జుట్టు, గెడ్డం కలిగి ఉన్నాడు. మృతుడు ఒంటిపై లేత నీలం రంగు ఫూలషర్ట్, ఆకుపచ్చ రంగు నిలువ చారల లుంగీ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఏలూరు జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఏలూరు రైల్వే ఎస్సై డి.నరసింహారావు సెల్ నెంబర్ 95020 97672కు తెలియజేయాలని ఎస్సై కోరారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని చెప్పారు.

రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: స్థానిక పవర్‌పేట రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్ నెంబర్ 1 చివర గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 60 ఏళ్ల వయసు గల వ్యక్తి సహజ మరణం పొందినట్టు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. ఏలూరు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎన్.ఆదినారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. మృతుని ఎత్తు 5.5 చామన చాయ రంగులో ఉన్నాడు. మృతుడు నీలం రంగు పొట్టి చేతుల టీషర్ట్, ఆకుపచ్చ రంగు లోయర్ ధరించి ఉన్నాడు. మృతుని వద్ద రామచంద్రరావు క్లినిక్, బోసు శిబిరం రోడ్డు, ఏలూరు అనే పేరుతో మందుల చీటీ, కొన్ని మందులు, ముక్కుపొడుం రంగు పారగాన్ హవాయ్ చెప్పులు, చేతికర్ర ఉన్నాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఏలూరు జీజీహెచ్ మార్చురీకి తరలించారు. వివరాలకు రైల్వే హెచ్‌సీ ఆదినారాయణ సెల్ నెంబర్ 80740 55378కు సంప్రదించాలని కోరారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (టూటౌన్): జిల్లాలో అర్హత గల 9, 10, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతొన్న బీసీ, ఈబీసీ, సంచార జాతుల కులాల విద్యార్థులు పీఎం యశస్వీ ఉపకార వేతనాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి ఆర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలు

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: ప్రజలకు ప్రభుత్వ సేవలను సత్వరమే అందించాలన్న ఏకైక లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. అంబర్‌పేట పంచాయతీ పరిధిలోని పాత అంబర్‌పేటలోని సచివాలయం వద్ద శనివారం జగనన్న సురక్షా కార్యక్రమం సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చిరునామా నిలిచిందన్నారు. అనంతరం వివిధ రకాల ప్రభుత్వ సేవలకు చెందిన 436 ధ్రువీకరణ పత్రాలను అందించారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, ఎంపీడీఓ సీహెచ్ పద్మావతి దేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి విజయభాను, ఆజామ్, పూళ్ల, కోడూరుపాడు సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, మానుకొండ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీను, నాయకులు కుచ్చెర్ల బాబూరావు, కూరపాటి రవి పాల్గొన్నారు.


పాత అంబర్‌పేటలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

గణపవరం: ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ప్రజలంతా వినియోగించుకోవాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, నాణ్యమైన సేవలు ఉచితంగా అందుతాయని వాసుబాబు అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకర బేబీ, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, మండల ప్రత్యేకాధికారి, శ్రీనివాసరావు, తహసీల్దార్ పమ్మిలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ సన్యాసిరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండురాము, పార్టీ నాయకులు కాకర శ్యాంసన్, మారిశెట్టి అబ్బులు, ఐఎస్‌రాజు, ముత్యాలరాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


పిప్పరలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు


కురెళ్లగూడెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

సచివాలయ భవనాల ప్రారంభం

భీమడోలు: గ్రామాలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్నాయని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని కురెళ్లగూడెం, పాత అంబర్‌పేట గ్రామాల్లో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను లక్షలాది రూపాయలతో ప్రభుత్వ భవనాలను నిర్మించడం అభివృద్ధికి నిదర్శనమన్నారు. సచివాలయం నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే వాసుబాబును నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో కురెళ్లగూడెం, అంబర్‌పేట సర్పంచులు గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, ఏపూరి భానుదీపిక రాంబాబు, ఆర్‌బీకే చైర్మన్ అల్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలపాల గంగాధరరావు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని, నాయకులు పాటంశెట్టి అయ్యప్ప పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత

సర్కారీ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని పాత అంబర్‌పేట గ్రామంలో శనివారం ప్రభుత్వం రెండో విడతగా పాఠశాలలకు అందించిన సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాలు చిన్నారులకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఈ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వలంటీర్ల జోలికి వస్తే సహించేది లేదు



దెందులూరు: నా పేరు ఎం.రాజు. నేను దెందులూరులో నివాసముంటున్నాను. మా వార్డు వలంటీర్ మాకు అనేక సేవలను అందిస్తున్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాలను ఎప్పటికప్పుడు తమ వద్దకు వలంటీర్ చేరవేస్తున్నారు. రైతు భరోసా, అమ్మవడి, డ్వాక్రా రుణాలు, విద్యా దీవెన, ఇంటి స్థలం తదితర సంక్షేమాలు తోబుట్టువులా వచ్చి అందిస్తున్నారు. ప్రజల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమాలను అమలు చేస్తున్నారు. ఆయనకు కృతజ్ఞతలు.

ఎం. రాజు, క్షత్రియుల సంఘం జిల్లా నాయకులు

దంచికొడుతున్న వాన

ఉంగుటూరు: మండలంలో వర్షం దంచికొడుతుంది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. శనివారం మండలంలో 1. 6 మిల్లి మీటర్ల వర్షం కురిసింది. ఉంగుటూరు, నారాయణపురం, నాచుగుంట, బాదంపూడి , కైకరం చేబ్రోలు పంచాయతీల్లో వర్ష ప్రభావం కనిపించింది. అధిక వర్షం వల్ల పుంత రోడ్లల్లో పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే వర్షం ఏకధాటిగా కురుస్తుండడంతో రైతులు వరినాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు.

108 ఎంప్లాయిస్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్


నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్బా ప్రసాద్‌ను అభినందిస్తున్న తోటి ఉద్యోగులు

ఉంగుటూరు: 108 వాహనాల ఎంప్లాయిస్ నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడుగా ఉంగుటూరు మండలం రాచూరు గ్రామానికి చెందిన ఇబ్బా ప్రసాద్ శనివారం ఎన్నికయ్యారు. తాడేపల్లిగూడెంలో జరిగిన ఎంప్లాయిస్ సమావేశంలో ప్రసాద్‌ను ఎన్నుకున్నారు.

అల్లూరికి ఘన నివాళి


నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న నర్సింహారావు

ఉంగుటూరు: మూఢ నమ్మకాలు విడిచి సినిమాలకు బానిసలు కాకుండా విజ్ఞాన సముపార్జన చేసి మేథస్సు పెంచుకోవాలని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జీవీఎల్ నర్సింహారావు అన్నారు. శనివారం నారాయణపురం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి, జాతీయ జెండా ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ విశ్వేశ్వరరావు, సాగిరాజు జానకిరామరాజు, దేవేందర్, కొండా రవి, డి. రెడ్డియ్య తదితరులు పాల్గొనఆనరు.

అర్హులందరికీ జగనన్న సంక్షేమ ఫలాలు


పెదపాడు: అప్పనవీడులో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ


దెందులూరు: ఉండ్రాజవరంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

పెదపాడు: అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు అన్నారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మ శ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎలాంటి లంచాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గుర్తు చేశారు. కులమత వర్గ ప్రాంత బేధం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్కచెల్లెమ్మలు గౌరవంగా బతుకుతున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు చెప్పారు. రైతులకు రైతు భరోసా కేంద్రం ద్వారా విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించి పంటను దళారులకు అప్పగించకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవాలంటే భయపడేవారిని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధిస్తున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై దుర్భాషలాడటం మంచి పద్ధతి కాదన్నారు. ఆయన ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. అప్పనవీడులో రూ.7.40లక్షలు సంక్షేమ పథకాలు ద్వారా అందించారని స్పష్టం చేశారు. అభివృద్ధి పథకాల కోసం మరో రూ. 10కోట్లకు పైగా వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అబ్బయ్యచౌదరిని కోటగిరి శ్రీధర్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనకదుర్గాప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి మాట్లాడుతూ అప్పనవీడులోనే రూ.20కోట్లు వ్యయంతో నాడు నేడు పథకం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. స్త్రీ సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, మండల ఉపాధ్యక్షురాలు అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఈఓఆర్డీ సూర్యకుమార్, ఈఓ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలందరికీ వరం

దెందులూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ వరమని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. శనివారం ఉండ్రాజవరం గ్రామంలో ఎంపీటీసీ సున్నా నరేష్ , ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ ప్రభుత్వపరంగా అందించే ధ్రువీకరణ పత్రాలు, సేవలను కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వేచి ఉండకుండా అధికారులనే గ్రామాలకు రప్పించి సేవలు అందిస్తుండటం ఎంతో మంచి కార్యక్రమమన్నారు. పోతునూరు, ఉండ్రాజవరం గ్రామాల్లో నాలుగున్నరేళ్లల్లో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి గణాంకాలతో వివరించారు. జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, ఎంపీటీసీ సున్నా నరేష్, సర్పంచ్ బోదుల స్వరూప్ మాట్లాడుతూ లబ్ధిదారులంతా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి షరీఫ్, ప్రజాప్రతినిధులు కలిసి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఫణి, రమేష్, బుద్దా అర్జున, తలారి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

యువతకు స్వయం ఉపాధి భద్రత లక్ష్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ ఆర్. సుకన్య

దెందులూరు: యువతకు స్వయం ఉపాధి భద్రతతో పాటు మహిళాభివృద్ధి తొలిప్రాధాన్యతతో డాక్టర్ అరవింద్ అరసవల్లి చారిటబుల్ ట్రస్టు సేవలందిస్తోందని సీఈఓ ఆర్.సుకన్య అన్నారు. శనివారం వేగవరం హేలాపురి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రిన్సిపల్ డీ.దామోదరరెడ్డి , ఏఓ కరుణానిధి అధ్యక్షతన మెగా జాబ్‌మేళా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సీఈఓ సుకన్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో మహిళాభివృద్ధి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి భద్రత లక్ష్యంగా ఇప్పటి వరకు వంద మందికిపైగా ఆర్థిక సాయం అందించామన్నారు. హేలాపురి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బహుళ కంపెనీలు 65 పాల్గొనగా జాబ్‌మేళాలో విప్రో, జన్‌ప్యాక్ట్, హెచ్‌డీపీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, క్యాట్ స్టోన్ ఫెసిలీటీస్ మేనేజిమెంట్ లిమిటెడ్, ఆదాన్ సొల్యూషన్స్, ఫ్లోటెక్, ఏఏవై ఫైనాన్షియల్ సొల్యూషన్స్, టీమ్ గోల్, టెక్ మహేంద్ర, టాలెంట్ ప్రొ ఫౌండేషన్, ముత్తూట్ ఫైనాన్స్, హెచ్‌జీఎస్ హిందూజ గ్లోబల్ సొల్యూషన్స్, క్రేప్-1, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, అపోలో ఫార్మసీ, జీజేసొల్యూషన్, పోర్ట్ ఇన్వస్టెమెంట్, హెచ్‌ఆర్‌హెచ్ నెక్ట్, టీమ్ లీస్ ఈడీటెక్ వంటి 60కుపైగా మల్టీ నేషనల్ దిగ్గజ కంపెనీలు పాల్గొన్నాయి. 4 వేల మంది నిరుద్యోగులు పాల్గొనగా 1100 మందికి ఉద్యోగం కల్పించడం జరిగిందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్‌ను అందచేశారు. భవిష్యత్‌లో ప్రణాళికాబద్ధంగా ప్రాంతాలకు అతీతంగా మెగాజాబ్‌మేళాలు నిరంతరం నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపల్ డీ.దామోదర్‌రెడ్డి, కళాశాల ఏఓ కరుణానిధి మాట్లాడుతూ విద్యాధికులైన యువతకు బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగస్తులుగా ఎంపికైన యువత మరెంతో మంది యువతకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. శనివారం వేగవరం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

యువతులు దాడులపై అవగాహనతో ఉండాలి


యువతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై చావా సురేష్‌కుమార్

భీమడోలు: సమాజంలో మహిళలు, యువతులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భీమడోలు తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఎస్సై చావా సురేష్‌కుమార్‌లు అన్నారు. భీమడోలు, పోలసానిపల్లి గ్రామాల్లోని బాలికల కళాశాలల హస్టల్స్, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాల్లోని బాలికలు, యువతులకు శనివారం రాత్రి వారు యువతులపై జరుగుతున్న సంఘటనలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలపై కొంత మంది కామాంధులు అఘాయిత్యాలకు పాల్పడుతున్నా సంఘటనలు లాలస్యంగా వెలుగు చేస్తున్నాయన్నారు. బాలికలు, యువతులు అవగాహన కలిగి ఉంటే ప్రాథమిక స్థాయిలో పరిష్కరమవుతాయన్నారు. ముఖ్యంగా హాస్టల్లో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ వసతి గృహాల్లో చదువుకుంటున్నారని, ఎవరైనా అపరిచితులు వెంబడించి ఇబ్బంది పెడితే రెవెన్యూ, పోలీసులకు తెలియజేయాలన్నారు. సమస్యను ప్రాథమిక స్థాయిలో పరిష్కరిస్తామని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. యువతులు ఆత్మరక్షణకు దిశా యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షంషూద్దీన్, ఏఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చక్కటి వసతులతో బోధన అందించాలి


పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, తదితరులు

పెదవేగి : విద్యార్థులకు చదువుతోపాటు చక్కటి వసతులతో బోధన అందించాలని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు లేవని తెలియజేసిన ఫిర్యాదుపై పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీపీ, ఎంపీడీఓ జి రాజ్ మనోజ్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను రిపేరు చేయించాలని, వాటర్ చాలడం లేదని ఎంపీపీ దృష్టికి హెచ్‌ఎం ఎడ్వర్డ్ తెలిపారు. వెంటనే మరుగుదొడ్లు రిపేరు చేయిస్తామని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. సాయి బాబా గుడి వద్ద నుంచి జెడ్పీహెచ్ స్కూల్ వరకు రోడ్డు చాలా అధ్వానంగా ఉందని, సీసీ రోడ్డు వేయమని కోరగా సదరు సమస్యను ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలో సమస్య పరిష్కరిస్తామ ఎంపీపీ తెలిపారు.

బడిఈడు పిల్లల గుర్తింపు


మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ -2 అన్నమ్మ

దెందులూరు: బడి ఈడు పిల్లల్ని గుర్తించి పాఠశాలల్లో చేర్పిస్తున్నట్లు దెందులూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ-2 అన్నమ్మ తెలిపారు. దెందులూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికను మూడో తరగతిలో చేర్పించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రత్యేక అవసరాల గల బాలికను మూడవ తరగతిలో చేర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. పాఠశాలల్లో రికార్డులు, విధి నిర్వహణపై ఎంఈఓ అన్నమ్మ సంతృప్తి వ్యక్తం చేశారు. సెకండ్ సెమిస్టర్ పుస్తకాలను శనివారం దెందులూరు ఎంఈఓ-1 ఎవీఎస్‌వీ ప్రసాద్ దెందులూరు పాఠశాలలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెందులూరు మండలానికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సెకండ్ సెమిస్టర్ పుస్తకాలు 13 వేలు మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చాయన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: ఏలూరు పెద్దరైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫామ్-2పై రైలు పట్టాల వైపు ఒక వ్యక్తి నీటితో ముఖం కడుగుకుంటూ ఉండగా గూడ్స్‌రైలు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. ఆ వ్యక్తి ఏలూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. గుర్తు తెలియని వ్యక్తి (35) ముఖం కడుక్కుంటూ ఉండగా గూడ్స్ రైలు రావటాన్ని గమనించకపోవటంతో ఢీకొంది. తలకు తీవ్ర గాయాలయిన అతడ్ని ఏలూరు జీజీహెచ్‌కు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. మృతుడు సుమారు 5.6 ఎత్తు, కోలముఖం, చామన చాయ, నలుపు జుట్టు కలిగి ఉన్నాడు. నీలం రంగు జీన్స్ ప్యాంట్, నలుపు రంగు పొడవు చేతుల చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఏలూరు జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దెందులూరు: విద్యతోనే అభివృద్ధి, అవగాహన ఉన్నత స్థితి లభిస్తుందని ఏలూరు లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు చుక్కా అవినాష్ అన్నారు. శనివారం మసీదు పాడు ప్రభుత్వ పాఠశాలలో ఏలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 10 వేలతో పుస్తకాలు, పలకలు, రబ్బర్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాటలో పయనిస్తూ, ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ దుర్గాంబ, వెంకటేశ్వరరావు, రామకృష్ణ ఉన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.